# ఇశ్రాయేలీయులు తిరిగివచ్చి దేవాలయాన్ని పునర్నిర్మించడం

బబులోను చెర కాలం డెబ్బయి సంవత్సరాలు. అయితే, ప్రజల విశ్వాసం చెక్కు చెదరలేదు. దేవాలయం నాశనమైనప్పటికీ స్వదేశానికి దూరంగా ఉన్నప్పటికీ వారిక లేఖనాలు వున్నాయి దేవుని వాక్యం వారి హృదాయల్లో వుంది. దేవుని పట్ల వారు పునరంకితులు కావడానికి వారు లేఖనాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి చెర కాలం బాగా దోహదం చేసిందని కొంద రు పండితుల అభిమతం. ప్రజలు దేవుణ్ణి ఆరాధించడానికి సమావేశమయ్యారు. అయితే, ఈ సమావేశాలు వారి గృహాల్లో జరిగేవి.

క్రీ.పూ.540లో పారసీకులు బబలోనును ఓడించారు. చెరలోవున్న యూదులు తమ స్వదేశానికి తిరిగి వెళ్ళవచ్చని పారసీక రాజైన కోరెషు ఆజ్ఞ ఇచ్చాడు. అయితే, వీరు పారసీక పాలనకు మాత్రం ఎదురు తిరుగకూడదు. యూదుల్లో అనేకులు క్రీ.పూ.539లో యూదాకు తిరగకూడదు. యూదుల్లో అనేకులు క్రీ.పూ.5839లో యూదాకు తిరిగి వచ్చారు. దేవాలయ పునర్నిర్మాణం క్రీ.పూ.515లో పూర్తి అయ్యింది (ఎజ్రా 3-5). సొలొమోను కట్టించిన దేవాల యానికి యిది సాటి కాదని హగ్గయి ప్రవక్త సెలవిచ్చాడు (హగ్గయి 2:3). అయితే, ఈ దేవా లయంలో నాలుగువందల యేండ్లకు పైగానే ఆరాధన జరగలేదు.

ప్రజలు చెర నుంచి తిరిగి వచ్చిన కాలంలో ఎజ్రా నెహెమ్యా అనేవారు ప్రముఖులు. ఎజ్రా యాజకుడు, శాస్త్రి కూడ. ఎజ్రా ధర్మశాస్త్రాన్ని అధ్యయనం చేసి, ప్రజలకు బోధించాడు . (నెహెమ్యా 8). ఈ కాలంలోనే ధర్మశాస్త్రప్రతులను సేకరించి వాటిని సంకలనం చేశారు. దేవునికి ఇశ్రాయేలీయులకు మధ్య వుండే సంబంధానికి మరలా ధర్మశాస్త్రం మార్గదర్శక మైంది. యూదా అధికారిగా నియమితుడైన నెహెమ్యా యెరూషలేం ప్రాకారాల పునర్నిర్మా ణాన్ని పర్యవేక్షించాడు (నెహెమ్యా 2,3). దేవాలయం పునర్నిర్మాణం జరిగిన తర్వాత, యేసు జననానికి ముందు అనేక శతాబ్ధాలపాటు ఇశ్రాయేలు ప్రజలు యితర రాజుల పాలనలో వున్నారు. భౌతిక సరిహద్దులు రాజకీయవ్యవస్థ వున్న దేశపు ఉనికి కంటే మిన్నగా వీరిప్పుడు తమ ఉనికి గురించి ఆలోచించారు. ఈ కాలంలో యూదు మతంగా పేరుపొందిన ఇశ్రాయే లీయులు మతంలో ప్రముఖాంశం మోషే ధర్మశాస్త్రాను సారంగా జీవించడమే. యూదుడు అంటే మోషే ధర్మశాస్త్రాన్ని క్షుణ్ణంగా పాటించే వ్యక్తి అనే భావన ప్రాచుర్యలోనికి వచ్చింది. అంటే అన్ని పండుగలను నియామక కాలాలను ఆచరించడం మాత్రమే కాక ధర్మశాస్త్రంలో ని అన్ని కట్టడాలను నియమనిష్టలతో ఆచరించడమని అర్థం.

క్రీస్తు పూర్వం రెండవ శతాబ్ధంలో జరిగిన ఒక సంఘటన  ఇశ్రాయేలు చరిత్రలోనే  ఒక ముఖ్యమైన సంఘటన. సిరియా రాజైన అంతియోకస్ ఎఫిఫానెస్ క్రీ.పూ.168లో  దేవాలయంలో గ్రీకు దేవత ద్యుపతి బలిపీఠాన్ని నిలబెట్టాడు.  ఈ సంఘటనకు తీవ్రంగా కలత చెందిన యూదులు అంతియోకస్పై తిరుగుబాటు చేసి క్రీ.పూ. 164లో దేవాలయాన్ని తమ స్వాధీనం చేసుకున్నారు. ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన మక్కాబీ కుటుంబీకులు స్వతంత్ర యూదా రాజ్యాన్ని స్థాపించి తమను తాము రాజులుగా పిలుచుకున్నారు.

క్రీ.పూ.63లో రోమన్‌వారు పాలస్తీనాపై దాడి చేసేవరకు మక్కాబీయుల పరిపాలన కొనసాగింది.